**ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం**

**ప్రాంతీయ వార్తా విభాగం**

**ప్రాంతీయ వార్తలు**

**తేదీ : 07.03.2026** **సమయం : 06.10 గంటలు**

## ముఖ్యాంశాలు

1. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో 130 మంది మావోయిస్టులు లొంగిపోయి, 124 ఆయుధాలను పోలీసులకు అప్పగించారు.
2. లొంగిపోయిన మావోయిస్టులకు ప్రభుత్వం పూర్తి భద్రత కల్పిస్తున్నందున అగ్రనేత గణపతి సహా మిగిలిన ఏడుగురు కూడా లొంగిపోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు.
3. మహిళల ఆత్మగౌరవం, ఆర్థిక స్వావలంబన, పరస్పర ఐక్యతకు ప్రతీకలుగా అన్ని గ్రామాల్లో మహిళా భవనాలు నిర్మిస్తున్నామని మంత్రి సీతక్క తెలిపారు.
4. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డేటా సైన్స్, సైబర్ సెక్యూరిటీ రంగాలలో హైదరాబాద్ ఆవిష్కరణల కేంద్రంగా మారిందని రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అన్నారు.

.............................................................................

**MAOISTS SURRENDER**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో దాదాపు 130 మంది మావోయిస్టులు తుపాకులతో సహా లొంగిపోయారు. వారినందరినీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జనజీవన స్రవంతిలోకి ఆహ్వానించారు. అనంతరం ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. తాము ఇచ్చిన పిలుపు మేరకు జనజీవన స్రవంతిలోకి వచ్చిన మావోయిస్టుల భద్రతకు ప్రభుత్వం పూర్తి భరోసా ఇస్తోందని హామీ ఇచ్చారు. ఆర్థిక, ఆరోగ్య భద్రతకు భరోసా కల్పిస్తున్నట్లు తెలిపారు. ప్రపంచంలో ఎక్కడైనా శాంతియుత వాతావరణంలోనే సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని

అన్నారు. ఇప్పటికే లొంగిపోయిన కీలక నేతలు ప్రభుత్వం దృష్టికి తెచ్చిన సమస్యలను పరిష్కరించడం జరుగుతుందన్నారు.ఇదే అంశంపై ఢిల్లీకి వెళ్లి కేంద్ర హోం మంత్రి అమిత్ షాతో కూడా మాట్లాడానన్నారు. ఆయుధాలతో లొంగిపోయిన వారికి పునరావాసం కల్పించాలని కేంద్ర మంత్రి సూచించారన్నారు. అగ్రనేత గణపతి సహా మిగిలిన ఏడుగురు కూడా లొంగిపోవాలని ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు. వారి భద్రతకు తెలంగాణ ప్రభుత్వమే భరోసా ఇస్తుందన్నారు.

.........MS

.....Byte.......

**HOCKEY TOURNAMENT**

హాకీ లో మహిళల భాగస్వామ్యం పెంచడానికి అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా వరల్డ్ మహిళల హాకీ క్వాలిఫైంగ్ మ్యాచ్ లను గచ్చిబౌలిలో నిర్వహిస్తున్నామని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ క్రీడల సలహాదారులు ఏపీ జితేందర్ రెడ్డి అన్నారు అంతర్జాతీయ మహిళల హాకీ క్వాలిఫైయింగ్ టోర్నమెంట్ సందర్భంగా ఈ రోజు గచ్చిబౌలి స్టేడియంలో ఈ పోటీలో పాల్గొంటున్న ఎనిమిది జట్ల కెప్టెన్లతో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. హాకీ కి పునర్ వైభవం తీసుకురావడానికి, క్రీడల్లో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొనే విధంగా స్ఫూర్తి కలిగించడానికి అంతర్జాతీయ మహిళా హాకీ టోర్నమెంట్ నిర్వహిస్తున్నామని చెప్పారు.

....... ఎం ఎస్

**CII-Governer-VT**

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డేటా సైన్స్, సైబర్ సెక్యూరిటీ రంగాలలో హైదరాబాద్ ఆవిష్కరణల కేంద్రంగా మారిందని రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అన్నారు. అదే సమయంలో, అభివృద్ధి కేవలం మెట్రోపాలిటన్ నగరాలకే పరిమితం కాకుండా చిన్న పట్టణాలు, జిల్లాలకు కూడా చేరేలా చూడాలని కోరారు. కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ.. సీఐఐ వార్షిక సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ సీఐఐ..

ప్రభుత్వం పరిశ్రమల మధ్య వారధిల పని చేస్తోందన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి వివేక్ మాట్లాడుతూ.. 2043 నాటికి తెలంగాణను 1 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చటమే లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ మెరుగుపరచడంలో CII దేశవ్యాప్తంగా కీలక పాత్ర పోషిస్తోందని, క్లీన్ అండ్ గ్రీన్ పరిశ్రమల కోసం కృషి చేస్తోందని అన్నారు. అనంతరం పర్యావరణ పరిరక్షణలో కృషి చేసిన పరిశ్రమలకు వనమహోత్సవ్ అవార్డులు ప్రదానం చేశారు.

.......MS

## GADDAR AWARDS

గద్దర్ సినీ అవార్డుల విజేతలను తెలంగాణ ప్రభుత్వం ప్రకటించింది. అగ్ర నటుడు చిరంజీవిని ఎన్టీఆర్ జాతీయ పురస్కారంతో సత్కరించనున్నారు. ఇక, ప్రముఖ నటుడు కమల్ హాసన్‌కు పైడి జయరాజ్ అవార్డు, గేయ రచయిత సుద్దాల అశోక్ తేజను సినారే అవార్డు వరించింది. ఉత్తమ నటుడిగా నాగ చైతన్య (తండేల్), ఉత్తమ నటిగా రష్మిక (ది గర్ల్ ఫ్రెండ్) చిత్రాలకు ఎంపికయ్యారు. ఇక ఉత్తమ చలనచిత్రంగా రాజు వెడ్స్ రాంబాయి ఎంపికైంది. 2025 జనవరి 1 నుంచి డిసెంబర్ 31 వరకు సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ ద్వారా సర్టిఫికెట్ పొందిన చిత్రాలకు, షార్ట్ ఫిల్మ్ లకు ఈ అవార్డులు ప్రకటించారు. మార్చి 19 ఉగాది రోజున ఈ పురస్కారాల ప్రదానం జరగనుంది.

........డెస్క్

## CM – STAND WITH HER

మహిళల రక్షణ, అభ్యున్నతికి కేవలం చట్టాలు చేస్తే సరిపోదని, వాటిని క్షేత్ర స్థాయిలో సమర్థవంతంగా అమలు చేసినప్పుడే ప్రభుత్వాల బాధ్యత నెరవేరుతుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. హైదరాబాద్ లో నిర్వహించిన స్టాండ్ విత్ హర్' కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, రాష్ట్ర అభివృద్ధిలో మహిళల పాత్ర కీలకమని, అందుకే తమ ప్రభుత్వం మహిళల ప్రతిభ గుర్తించి వారికి తగిన

ప్రాధాన్యతనిస్తోందని తెలిపారు. మహిళల గౌరవం, భద్రత కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా నిలబడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో డీజీపీ శివధర్‌రెడ్డి, నగర పోలీసు కమిషనర్ సజ్జనార్, సినీ నటుడు సాయి దుర్గతేజ్ తదితరులు పాల్గొన్నారు.

.......డెస్క్

## SITHAKKA - MULUGU

మహిళా సంఘాల అభ్యున్నతికి ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తున్నదని మంత్రి సీతక్క చెప్పారు. ములుగు జిల్లాలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు నిర్వహించిన సందర్భంగా మంత్రి మాట్లాడారు. ప్రతి గ్రామ పంచాయతీలో మహిళా సమాఖ్య భవనం నిర్మించడం జరుగుతుందన్నారు. ఈ మహిళా భవనాలు గ్రామీణ మహిళల ఆత్మగౌరవానికి, ఆర్థిక స్వావలంబనకు, పరస్పర ఐక్యతకు ప్రతీకలుగా నిలవనున్నాయన్నారు.

**.....పిటీసీ**

**బైట్.. మంత్రి సీతక్క**

## PONGULETE – HOUSING BOARD

ప్రజాపాలన- ప్రగతి నివేదిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా హౌసింగ్ బోర్డు పరిధిలో పెండింగ్‌లో ఉన్న రిజిస్ట్రేషన్ ల సమస్యను పరిష్కరించడం జరుగుతుందని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. తెలంగాణ హౌసింగ్ బోర్డు రూపొందించిన రిజిస్ట్రేషన్ పోర్టల్‌ను మంత్రి ఈ రోజు సచివాలయంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ...హౌసింగ్ బోర్డ్ పరిధిలో ఇండ్లు, ప్లాట్లు, స్థలాలను వాయిదాల రూపంలో కొనుగోలు చేసిన వారిలో సుమారు ఐదు వేల మంది వివిధ కారణాల వల్ల తమ ఆస్తులను రిజిస్ట్రేషన్ చేసుకోలేదన్నారు.

.........డెస్క్

## WEATHER REPORT

ఈ రోజు తెలంగాణ వ్యాప్తంగా ఎండల తీవ్రత గణనీయంగా పెరిగిందని వాతావరణ శాఖ తెలిపింది. రాష్ట్రంలోని చాలా ప్రాంతాల్లో 34 నుండి 40 డిగ్రీల మధ్య ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయని వెల్లడించింది. హైదరాబాద్ లో 34, వరంగల్ లో 37, ఖమ్మంలో 38, నిజామాబాద్, ఆదిలాబాద్, మహబూబ్‌నగర్, కరీంనగర్ లో 37 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. రాబోవు మూడు నాలుగు రోజుల్లో 2 నుండి 3 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు పెరిగే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది.

**........డెస్క్**

### NHCX -DR. SUNIL KUMAR BARNWEL

ఆరోగ్య బీమా వ్యవస్థలో క్లెయిమ్‌ల ప్రక్రియ చాలా క్లిష్టంగా ఉందని జాతీయ ఆరోగ్య ప్రాధికార సంస్థ (NHA) సీఈఓ డాక్టర్ సునీల్ కుమార్ బర్నవాల్ తెలిపారు. ఈ సమస్యను పరిష్కరించేందుకు నేషనల్ హెల్త్ క్లెయిమ్స్ ఎక్స్చేంజ్ (NHCX) వేదిక ముఖ్య పాత్ర పోషిస్తుందని చెప్పారు. ఈ వేదిక ద్వారా ఆరోగ్య బీమా క్లెయిమ్‌ల ప్రక్రియలో ప్రమాణీకరణ, పరస్పర అనుసంధానం సాధ్యమవుతాయని పేర్కొన్నారు. హైదరాబాద్ లో జరిగిన నేషనల్ హెల్త్ క్లెయిమ్స్ ఎక్స్చేంజ్ సదస్సులో సునీల్ కుమార్ బర్నవాల్ ప్రధానోపన్యాసం చేశారు.

..........PIB

## SRIDHARBABU –AI

కృత్రిమ మేధ ఆధారిత ఆర్థిక సాంకేతిక రంగంలో హైదరాబాద్ గ్లోబల్ హబ్‌గా ఎదుగుతోందని ఐటి శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడించారు. భారత వాణిజ్య పారిశ్రామిక మండలుల సమాఖ్య (ఫిక్కీ) నిర్వహించిన సదస్సులో మంత్రి మాట్లాడారు. ప్రపంచంలోని ప్రముఖ ఆర్థిక సంస్థలు నగరంలో తమ ఆవిష్కరణలు, ఇంజినీరింగ్ కేంద్రాలను స్థాపిస్తున్నాయని శ్రీధర్ బాబు

వివరించారు. నగరంలో ప్రస్తుతం 400 గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లు మూడు లక్షల మందికి పైగా వృత్తి నిపుణులకు ఉపాధి కల్పిస్తున్నాయన్నారు.

..........డెస్క్

**KAMAREDDY ...**

కామారెడ్డి జిల్లా మల్లారెడ్డి గ్రామంలో నిర్మించిన ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశాన్ని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్‌తో కలిసి ప్రభుత్వ సలహాదారు మహ్మద్ షబ్బీర్ అలీ ప్రారంభించారు. ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ... అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. గ్రామంలో నిర్మాణంలో ఉన్న మరిన్ని ఇందిరమ్మ ఇళ్లను త్వరలో పూర్తి చేసుకోవాలని లబ్ధిదారులకు సూచించారు.

.......PTC

**NALGONDA – MINISTERS**

ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక అమలులో నల్గొండ జిల్లాను రాష్ట్రంలో మొదటి స్థానంలో ఉంచాలని జిల్లా ఇన్చార్జి మంత్రి అడ్లూరు లక్ష్మణ్ కుమార్ , జిల్లా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అధికారులకు సూచించారు. జిల్లా కేంద్రంలో ప్రజాపాలన- ప్రగతి ప్రణాళిక పై నిర్వహించిన సన్నాహక సమావేశంలో వారు మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ రకాల అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు తెలియజేయడంతో పాటు, గ్రామాలలో ఉన్న సమస్యలను తెలుసుకొని పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు..

.........PTC